క్లుప్తంగా

నేడు జీపీడీపీపై అవగాహన సమావేశం

కడ్తాల్: జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గ్రామ పంచాయతీలో చేపడుతున్న, చేపట్టనున్న అభివృద్ధి పనుల(జీపీడీపీ)పై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలతో పాటు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు.

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీశైలం



యాచారం: కాంగ్రెస్ పార్టీ యాచారం మండలం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని నక్కర్తమేడిపల్లి గ్రామానికి చెందిన మోటం శ్రీశైలంను నియమిస్తున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులు తెలిపారు. ఈమేరకు గురువారం శ్రీశైలంకు నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి శ్రీశైలం కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేసిన రామన్న

ఆమనగల్లు: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తనవంతు తోడ్పాటునందిస్తామని సంఘ సేవకులు పాపిశెట్టి రామన్న అన్నారు. గురువారం ఆమనగల్లు పట్టణంలోని శృతాలయ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంతో వివేకనంద జయంతితో పాటు, సంఘ సేవకులు పాపిశెట్టి రామన్న పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, నోట్‌బుక్స్‌ను.. సంఘ సేవకులు పాపిశెట్టి రామన్న శ్వేత దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపకులు చిత్తరంజన్‌దాస్, సభ్యులు పద్మ తిరుపతయ్యగౌడ్ ఉన్నారు.

అంబేడ్కర్ భవన్ నిర్మాణం చేపట్టాలి: బీఎస్పీ

ఇబ్రహీంపట్నం రూరల్: డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ భవన నిర్మాణం కోసం 100 గజాల స్థలం కేటాయించడంతో పాటు కోటి రూపాయలతో భవన నిర్మాణం చేపట్టాలని బీఎస్పీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి, కమిషనర్ యూసఫ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అంబేడ్కర్ స్మారక మందిరం, మీటింగ్ హాల్, స్టడీ సర్కిల్, లైబ్రరీ లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేసి జ్ఞానవంతమైన సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోశాధికారి కొండ్రు రఘుపతి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు చింతపట్ల నాగేష్, ఆదిబట్ల అధ్యక్షులు మహేందర్, ఇబ్రహీంపట్నం ఉపాధ్యక్షులు కరుణాకర్ పాల్గొన్నారు.

పేద విద్యార్థికి చేయూత

తలకొండపల్లి: నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం రఘుపతిపేట్ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి నాగలక్ష్మి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నది. చదువు కోసం ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉంది. తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు గోపాల్‌నాయక్ సహకారంతో జెడ్పీటీసీని కలుసుకుంది. స్పందించిన జెడ్పీటీసీ నాగలక్ష్మి చదువు కోసం అయ్యే ఖర్చును ట్రస్టు ద్వారా భరిస్తానని భరోసా పలికారు. గురువారం గోపాల్‌నాయక్ ద్వారా నాగలక్ష్మికి చెక్కు అందజేశారు. తావుర్యానాయక్ పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్న జాతర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం రూరల్: కొమురవెల్లి మల్లికార్జునస్వామి జాతర వాల్‌పోస్టర్‌ను గురువారం ఇబ్రహీంపట్నం డాక్‌బంగ్లాలో యాదవసంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జరగబోయే ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. యాదవ సంఘం నాయకులు మహేష్, నవీన్, మల్లేష్, బర్ల జగదీష్, మల్లేష్, వెంకటేష్, శ్రీరామ్, ఐలయ్య, మహేందర్, రామకృష్ణ, ప్రదీప్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

కడ్తాల్: మండల కేంద్రంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీక్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సర్పంచ్‌లు పాండు నాయక్, రాములునాయక్, శంకర్, సేవ్యా నాయక్, ఉపసర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు ఉన్నారు.



ఇబ్రహీంపట్నం రూరల్: వివేకానందుడికి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



మంచాల: బీజేపీ నేత లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో..



ఆమనగల్లు: బీజేపీ ఆధ్వర్యంలో..

వివేకానంద జీవితం.. యువతకు ఆదర్శం

స్వామి వివేకనంద జయంతి వేడుకలను కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా నాయకులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు, అభిమానులు వివేకానందుడి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వివేకానంద జీవితం యువతకు ఆదర్శం అన్నారు. ఆయన బాటలో యువత నడవాలన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



కడ్తాల్: నివాళి అర్పిస్తున్న రాఘవేందర్‌రెడ్డి



తలకొండపల్లి: నివాళి అర్పిస్తున్న బీజేవైఎం నేత పాండు



యాచారం: ఏబీవీపీ ఆధ్వర్యంలో..



తుర్కయంజాల్: వేడుకలో పాల్గొన్న ఐలయ్య తదితరులు

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ చేయూతనందించారు. పాఠశాల మరమ్మతులకు, ఫర్నీచర్, మెటీరియల్, డ్రమ్‌సెట్, స్పోర్ట్స్ మెటీరియల్ కోసం సహాయం అందించారు. గురువారం ట్రస్ట్ తరఫను తలకొండపల్లి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్‌నాయక్ రూ.90 వేల చెక్కును పాఠశాల హెచ్‌ఎం వేణుమాధవ్, ఉపాధ్యాయులు వెంకటేశ్‌కు అందజేశారు. నాయకులు తావుర్యానాయక్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: మండల పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పర్యటించారు. ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల అభివృద్ధికి చేపట్టవలసిన పనులపై చర్చించారు. ఈనెల 17న రావిచేడ్ గ్రామంలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అభివృద్ధిలో అందరూ కలిసిరావాలన్నారు. సర్పంచ్‌లు భారతమ్మ, లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, ఉప సర్పంచ్ వెంకటేశ్, ఎంఈఓ సర్దార్, ఏఈ పరమేశ్, నోడల్ అధికారి జంగయ్య, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం దేవేందర్, నాయకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సహకార సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విఠల్‌రెడ్డి, డైరెక్టర్లు

అబ్దుల్లాపూర్‌మెట్ : మండల కేంద్రంలోని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2023 సంవత్సర క్యాలెండర్‌ను సంఘం కార్యాలయంలో చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నార్లకొండ మల్లమ్మ జంగయ్యయాదవ్, డైరెక్టర్లు భరత్ కుమార్, మహిపాల్ రెడ్డి, యాదిరెడ్డి, రాములు, బాల్‌రెడ్డి, బిజిలీ, మేనేజర్ ఐలేష్ యాదవ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మాడ్గుల: మండలంలోని ఇర్విన్, నాగిళ్ల గ్రామాలకు చెందిన పి.శిరీష, జె.సాయికుమార్, పి.అయోధ్యకు సీఎంఆర్‌ఎఫ్ పథకం కింద మంజూరైన చెక్కులను గురువారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అందజేశారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కసిరెడ్డి నివాసంలో జరిగిన ఓ సమావేశంలో ఇర్విన్‌కు చెందిన పి.శిరీషకు సీఎంఆర్‌ఎఫ్ పథకం కింద మంజూరైన రూ.31వేలు, జె.సాయికుమార్‌కు రూ.21 వేలు, నాగిళ్లకు చెందిన అయోధ్యకు రూ.20 వేల చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

జెడ్పీహెచ్‌ఎస్‌లో మాక్ పోలింగ్



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరుగురు ఎమ్మెల్యే, ఐదుగురు ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేశారు. 144 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అనంతరం బాక్స్‌లో నిక్షిప్తమైన ఓట్లను విద్యార్థులు లెక్కించారు. పూజా 66 ఓట్లతో ఎమ్మెల్యేగా, ఎంపీగా 64 ఓట్లతో కృష్ణవేణి గెలుపొందారు. ఓటింగ్, కౌంటింగ్ విధానం గురించి పూర్తి అవగాహన వచ్చిందని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు హెచ్‌ఎం రామనాథం తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాములు,రామనాథం, సర్పంచ్ కిష్టమ్మ, మాజీ ఎంపీటీసీ యాదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మంచాల: మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. 3వ వార్డు శివాలయం వీధిలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. మిగతా చోట్ల కూడా త్వరలో పనులు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొండాల జంగయ్య గౌడ్, ఎంపీటీసీ సభ్యులు చీరాల రమేష్, కావలి శ్రీనివాస్, వార్డు సభ్యులు మమత, మోహన్‌రెడ్డి, స్వప్న, వెంకటేష్, మల్లేష్, సద్దాం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేత

ఆమనగల్లు: మండల పరిధిలోని మూర్తుజపల్లిలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ సహకారంతో స్థానిక పాఠశాల విద్యార్థులకు గురువారం స్పోర్ట్స్ డ్రెస్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ట్రస్ట్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైకాని శ్రీకాంత్ యాదవ్, పాఠశాల హెచ్‌ఎం మణిపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఆంజనేయలు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత



క్రికెట్ కిట్ అందజేస్తున్న వరప్రసాద్‌రెడ్డి

మాడ్గుల: మండలంలోని ఇర్విన్ పంచాయతీ పరిధిలోని దిల్‌వార్‌ఖాన్‌పల్లికి చెందిన యువకులకు ఐక్యత ఫౌండేషన్ వారు క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. దిల్‌వార్‌ఖాన్‌పల్లిలో గురువారం జరిగిన ఓ సమావేశంలో ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధి వరప్రసాద్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన క్రికెట్ కిట్‌ను యువకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూదిని జైపాల్‌రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

యాచారం: అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని ఎంపీడీఓ విజయలక్ష్మి సూచించారు. గురువారం మండలంలోని తక్కళపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డులు, వన నర్సరీని పరిశీలించారు. పంచాయతీ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

తలకొండపల్లి: గెలుపోటములను సమాన దృష్టితో చూస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెల్జాల్‌లో వీపీఎల్–9 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రహ్మాన్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రవి కుమార్, ఎంపీటీసీ అంబీజి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

కడ్తాల్: మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, సర్పంచ్ సులోచన, ఎంపీటీసీ మంజుల, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపసర్పంచ్ గణేశ్, నాయకులు నరేశ్‌గౌడ్, యాదగిరి, సాయికుమార్, జమీల్, చంద్రమౌళి ఉన్నారు.

గుంతలు పూడ్చిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..



గుంతలను పూడ్చుతున్న సిబ్బంది

ఇబ్రహీంపట్నం రూరల్: అడుగుకో గుంత అని 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. గురువారం బొంగ్లూర్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు సాగర్ ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను పూడ్చుతున్నారు. తాత్కలికంగా రోడ్డుపై డాంబర్ వేసి గుంతలను పూడ్చుతున్నారు. త్వరలోనే సాగర్ రహదారిపై మరో లేయర్ వేస్తామని ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు .

మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఇబ్రహీంపట్నం రూరల్: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.రాకమృష్ణ, ఎల్.కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మహాసభల వాల్ పోస్టర్లను రాయపోల్, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాలల్లో ఆవిష్కరించారు. శుక్ర, శనివారాల్లో మన్నెగూడలోని బీఎంఆర్ సార్థా కన్వెన్షన్ హాల్‌లో మహాసభలు జరుగుతున్నాయన్నారు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నర్సింహ, సుచరిత, అలివేలు, భాగ్యశ్రీ, శ్రీనివాస్, మహేష్‌కుమార్, జవహర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు .

ప్రమాణ స్వీకారోత్సవానికి రండి

- మంత్రి సబితారెడ్డికి మార్కెట్ కమిటీ సభ్యుల ఆహ్వానం



సబితారెడ్డితో మార్కెట్ కమిటీ పాలకవర్గం

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రావాలని పాలకవర్గం సభ్యులు మంత్రి సబితారెడ్డిని కోరారు. గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి సబితారెడ్డిని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, వైస్ చైర్మన్ కల్వకోలు రవీందర్‌రెడ్డి ఈనెల 19న ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఆవరణంలో ప్రమాణ స్వీకార మహోత్సవం ఉంటుందని తప్పకుండా రావాలని ఆహ్వానించారు. వారివెంట డైరెక్టర్లు మంగ వెంకటేష్, గణేష్, యాదయ్య, కిరణప్ప, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ



టై, బెల్టులు పంపిణీ చేస్తున్న రమేష్

మంచాల: విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ అన్నారు. గురువారం తన కుమారుడు నరేంద్రవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా మంచాల మండలంలోని ఆరుట్ల, చాంద్‌ఖాన్‌గూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజు, రజిత, జగదీశ్వరి,ఉపాధ్యాయులు లింగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు

- పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి 21వ వార్డులో కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ ఆధ్వర్యంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం ముగ్గుల పోటీలు, వంటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, కమిషనర్ జ్యోతి, మాధవి, లక్ష్మీదుర్గ, మహిళలు పాల్గొన్నారు.

ఆమనగల్లు గ్రామర్ హైస్కూల్‌లో..

ఆమనగల్లు: సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని ఆమనగల్లు గ్రామర్ హైస్కూల్‌లో విద్యార్థుల మాతృమూర్తులకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలకు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని, ముగ్గులు వేసి అలరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు శివలింగం, సంజీవ్‌కుమార్, వెంకటేశ్, శైలజ శివకమార్, పాటశాల ఉపాధ్యాయులు ఉన్నారు.



ఆమనగల్లు గ్రామర్ హైస్కూల్‌లో..

హెచ్‌ఆర్‌డీ స్కూల్‌లో..

ఇబ్రహీంపట్నం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని సీతారంపేట్ సమీపంలో గల హెచ్‌ఆర్‌డీ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. చిన్నారులు ముగ్గులు వేసి ఆటలు ఆడారు. పతంగులను ఎగరవేసి వేడుకలు జరుపుకున్నారు. సంప్రాదాయ దుస్తులతో అలరించారు.

మంచాల మండలంలో..

మంచాల: మంచాల మండల పరిధిలోని నోముల ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తారి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తుర్కయంజాల్: ముగ్గును పరిశీలిస్తున్న చైర్ పర్సన్, కమిషనర్



మంచాల: నోముల ప్రాథమిక పాఠశాలలో...

అంతారంలో క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులతో అర్జున్‌రెడ్డి తదితరులు

తలకొండపల్లి: క్రీడల్లో గెలుపోటములను సమాన దృష్టితో చూడాలని వైఎస్‌ఆర్‌టీపీ కల్వకుర్తి ఇన్‌చార్జి అర్జున్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అంతారంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యవత ఏర్పాటు చేసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. క్రీడాకారులకు క్రికెట్ మ్యాట్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాములు, నాగేష్, ప్రకాశ్, ఎల్లయ్య, శ్రీను, మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మంచాల: దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంచాల మండల కేంద్రానికి చెందిన చీర దానయ్యకు వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం కింద రూ.1లక్ష40వేల చెక్కును గురువారం ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే అందజేశారు. దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ వెంకట రమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొగిలి పావని,జానీ పాష పాల్గొన్నారు.